
## నా వీలునామా - నా వారసత్వము - ఆత్మకథ

సన్నిహితులు. ఆత్మీయులు అయిన నా ప్రజ్ఞా పరిజనులు నా జీవితం నుండి కొంత నేర్చుకోవాలి. నా సాధన ప్రక్రియ వెనుక ఉన్న వాస్తవాన్ని కనుగొనాలి. ఇదే నా వారత్వం, నా సందేశం, నా వీలునామా.

నేను ఎంత వరకూ విజయం సాధించానో వారు స్వయంగా పరిశీలించాలి. తమ శక్తిసామర్థ్యాల ప్రకారం వివేకంతో, దృఢ నిశ్చయంతో నన్ను అనుసరించేందుకు ప్రయత్నించాలి. లాభమే కానీ నష్టం లేని బేరం అది.

- - - - -పండిత శ్రీరామశర్మ ఆచార్య



ప్రథమ ముద్రణ :
బ్రహ్మవర్చస్ రీసెర్చ్ సెంటర్ రజతోత్సవము
20-8-2004

మూల్యం : 2-00

డిజైనర్స్ :
శ్రీమతి లక్కరాజు లక్ష్మిరాజగోపాల్,
శ్రీమతి ఎమ్.సీతామహాలక్ష్మి, ఒంగోలు.

ముద్రణ :
శ్రీమతి & శ్రీ మారెళ్ల విశ్వనాథ్ ప్రసాద్,
ప్లాట్ నెం.1, ఆంధ్రాబ్యాంక్ కాలనీ, మలక్‌పేట,
హైదరాబాద్-36.

ప్రతులకు : **యుగశక్తి గాయత్రి కేంద్రము**
183బి, బి.కె గూడ పార్కువద్ద, సంజీవరెడ్డి నగర్,
హైదరాబాద్ - 500038.
ఫోన్స్ : 040-3818641, 3819800
ఫ్యాక్స్ : 040-3818641
Email : hyd_gayatri@aswini.com



# భగవంతునితో భాగస్వామ్యము

**బ్రహ్మవర్చస్ శోధ సంస్థాన్ ఉద్ఘాటనా సమారోహము సందర్భముగా గురుదేవులు ఇచ్చిన సందేశము నుండి కొన్ని ముఖ్య అంశాలు**

**1.** పైపై దృష్టి ఉపయోగపడదు:

భూమి ఉపరితలము మీద చెత్తా చెదారము, గడ్డీగాదము కుళ్ళిపోయిన వస్తువులు, పనికిరాని వస్తువులు పడివుంటాయి.

**2.** లోతైన దృష్టి అవసరము:

ఖరీదైన వెండి, బంగారము, వజ్రాలు, పెట్రోలు, చాలా లోతుగా విశేషమైన శ్రమతో తవ్వితే గానీ లభించవు.

**3. జీవితము యొక్క రెండు ధృవాలు:**

ఇదే రోజు 55 సంవత్సరాల క్రిందట నా గురుదేవులు నా జీవితము యొక్క తుది, తొలి మెట్లు చూపించారు.

**4. భౌతిక జీవితము అద్భుతము:**

మానవశరీరము ఒక అత్యంత బహుమూల్యమైన వరదానము. స్రష్ట ద్వారా మన పురాకృత శుభకర్మల ద్వారా అందచేయబడినది. ఈ మానవ జీవితము కొరకు దేవతలు సైతము వెంపర్లాడుతుంటారు. ఒక్క మానవజన్మే కర్మయోని. ధర్మక్షేత్రము, కురుక్షేత్రము.

**5. లక్ష్యహీన జీవితము వ్యర్థము:**

క్రిమికీటకాలు, జంతువుల వలె ఆహారము, నిద్ర, భయము, మైధునము, పిల్లల కొరకు జీవిస్తే మనకంటే పరమమూర్ఖులు మరెవరూ ఉండరు.



**6. మృత్యువు దాని ఆవశ్యకత:**

నా యొక్క అనేక జన్మలలో గురుదేవులు నా చివరి క్షణాలను, మృత్యువును చూపించారు. ఆ క్షణములో వ్యక్తి ఎంత వ్యథ, ఎంత బాధ, ఎంత పశ్చాత్తాపము ఎంత మంటలు, ఎంత హాహాకారములు చేయవలసివస్తుందో స్వయముగా నేనే అనుభవించాను. (హర్ దిన్ నయా జన్మ్ - హర్ రాత్ నయీ మౌత్) ఉదయము నిద్ర లేవగానే క్రొత్త జన్మ యొక్క ఉత్సాహ ఆనందాలు, రాత్రి పడుకునేటప్పుడు ఎలా దాన్ని నాశనము చేసుకోవాలో

గమనించుకోవాలి.

**7. వివేకముతో జీవించడముః**

ఈవిధముగా నిద్రలేచిన నేను గురుదేవులను "జీవితమును ఎలా సదుప యోగము చేసుకోవాలి?" అని అడిగాను. ఆ రోజు ఆయన సూచించిన విధివిధానాన్ని నేను మీకీనాడు సూచిస్తున్నాను. ఇది మీరు ఆచరించ గలిగితే ఆనాడు ఉలిక్కిపడి నిద్రలేచిన నాతో పూజ్యగురుదేవులు అను క్షణము ఎలా ఉన్నారో, నేను మీతో అలా ఉంటానని హామీ ఇస్తున్నాను.

**8. వ్యక్తి, భగవంతుని జంటః**

ఆయన చెప్పిన రహస్యమేమిటంటే నీవు నీ జీవితములో భగవంతుని సహాయకునిగా ఏర్పరుచుకో!



ఈ సుదూర యాత్ర చెయ్యడానికి రెండు కాళ్ళుండాలి. ఒకటి వ్యక్తిగా నీవు, రెండవది భగవంతుడు.

**9. లక్ష్యాన్ని బట్టి శక్తి అనుదానముః**

భగవంతునితో భాగస్వామ్యము చేసుకోగానే, భౌతికజీవితములో ఏవిధముగా బ్యాంక్ విశేష లక్ష్యప్రాప్తికి ధనాన్ని అప్పుగా ఇస్తుందో, అదేవిధముగా గురు తపశ్శక్తి 'మీకు లభించటం మొదలవుతుంది. లక్ష్యాన్ని బట్టి అనుదానపు విలువవుంటుంది.

**10. షార్ట్‌కట్ (దగ్గరదారి) ఉండదుః**

ఆవు పాలు కావాలంటే ఆవును పోషించాలి. దానికి సపర్యలు చేయాలి. సేవ చేసుకోవాలి. పాలు

పితుక్కోవాలి. అదేవిధముగా కేవలము జపమాల త్రిప్పడము, హనుమాన్ చాలీసా పారాయణలు, ధూప, దీప, నైవేద్యాలు అర్పిస్తే చాలదు, ఈ ఉపాసన కర్మకాండల వెనకాతల ఉన్న భావనలను నిత్యజీవితములో దింపుకోవాలి.

**11. వైజ్ఞానిక మంత్ర జపమే ఫలితాన్నిస్తుంది:**

గాయత్రీమంత్రము ఋషుల ప్రకారము, వేదాల ప్రకారము క్రింది సంపదలు ఇస్తుంది.

స్తుతామయా వరదా వేదమాతా
ప్రచోదయన్తామ్ పావమానీం ద్విజానామ్ -

ఇవి పొందదానికి గాయత్రీ మంత్ర జపము మాత్రమే



చేస్తే చాలదు అనే విషయము మరచిపోయాము. కేవలము వృక్షారోపణ చేసి దానికి నీరు, ఎరువు వేసి తగు జాగ్రత్తలు తీసుకొననిచో ఆ వృక్షాన్ని పశువులు తినేస్తాయి, పీకేస్తాయి.

**12. గురుదేవుల భవిష్య ప్రణాళిక:**

హిందువులలో ఆధ్యాత్మికత యొక్క స్వరూపాన్ని అందచేశాను. త్వరలో ఇతర మతాలలో, జాతులలో వైజ్ఞానిక ఆధ్యాత్మికతను విశ్వమానవ సమాజానికి నేర్పడానికి నాకు ట్రాన్స్‌ఫర్ ఆర్డర్స్ సిద్ధముగా ఉన్నాయి. అందువల్ల నా జీవితము యొక్క సంపూర్ణసారాన్ని పిండి నా 55 సంవత్సరాల ఆధ్యాత్మిక జీవితానుభవాలు మీకు అందించాలని

పిలిపించాను.

**13. జీవిత పరిణామక్రమము యొక్క వైజ్ఞానిక అవగాహనః**

మీకు జీవితపు విలువ అర్థము కాలేదు. మానవ జీవితము యొక్క ప్రాముఖ్యత మీకు తెలియలేదు. జీవితము యొక్క సామర్థ్యము మీకు అనుభవానికి రాలేదు. జీవితమందు ఎన్ని సంభావనలున్నవో మీకు తెలియలేదు. తెలిస్తే మీరు ఎలాంటి పరిస్థితులలో ఉన్నా సింహము వలె జీవిస్తారు.

విలువ తెలిసిన వారు ఉలిక్కిపడితే వారి జీవితములో చమత్కారాలు దర్శన మిస్తాయి. జీవితదిశ



మారిపోతుంది. ఉదాహరణకు వాల్మీకి, ఆమ్రపాలి, అంగులీమాలుడు సూర్‌దాస్, తులసీదాసు, రామకృష్ణ పరమహంస సంపర్కముతో వివేకానందుడు, చాణుక్యుని స్పర్శతో చంద్రగుప్తుడు, సమర్థగురురామదాస్ స్పర్శతో శివాజీ సాహసము, ధైర్యము సంకల్పము చూపించారు. ఒక పల్లెపడుచు ఇండోర్‌మహారాణి అహల్యా బాయిగా మారింది. ఇవన్నీ భగవంతునితో భాగస్వామ్యము ఏర్పరచు కొన్నందుచేత మన జీవితములో రావలసిన మార్పులు.

**14. ప్రార్థన సరిపోదు ః**

ప్రాణవంతమైన ఆచరణవుండాలి. డబ్బు ఇస్తే తప్ప

వేడివేడి జిలేబీలు కొనలేము. పెద్ద ఉద్యోగాలకు సర్టిఫికేట్లు సరిపోవు. ఇంటర్వ్యూలలోనూ, సెలెక్షన్ పరీక్షలలో ఎన్నుకోబడాలి. హనుమంతుని వలె "రామకాజ్ కీన్హే బినా మోహికహా విశ్రామ్" అంటూ, అర్జునుని వలె 'కరిష్యేవచనం తవ' అన్నది ఆచరణలో చూపించాలి. జప, ప్రాణాయామ, ధ్యాన, ఉపాసన కర్మకాండలు అవసరమే కాని ఈ పనిచేయడానికే (రామ్‌కాజ్).

**15. ఆచరణ ముఖ్యము:**

ఆధ్యాత్మికత అనేది మాటలతోనూ, పాండిత్యముతోనూ రాదు. ఆచరణ వలన మాత్రమే వస్తుంది.



**16. యుగసంధి:**

ఇదిఒక విశేషమైన యుగసంధికాలము. స్వాతంత్ర్య సంగ్రామ సమయాన జాగృతాత్మలు ముందుకు వచ్చినప్పుడు చాలామంది వారిని వెనక్కు లాగడానికి ప్రయత్నించారు. వారి మాటలు వినకుండా సాహసము చూపించినవారు ధన్యులైనారు.

**17. గురువు చెప్పవలసినది:**

నా జీవితములో 55 సంవత్సరాల క్రిందట ఈ విశేషకాలపు విలువను నా గురువు నాకు తెలిపారు. అందుకు నేను ఆయనకు కోటికోటి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. నేను వారి మాటలు మిక్కిలి ఏకాగ్రతతో విన్నాను. పరిపూర్ణ సమర్పణతో

ఆచరించాను.

**18. వివేకముః**

మీలాగే పెళ్ళిళ్ళు చేసుకోవాలి, పిల్లలను పెంచాలి, వాళ్ళు చదువుకొని ఫస్టుక్లాసులు తెచ్చుకోవాలి, ఇల్లు కట్టాలి అని నేననుకోలేదు. నా వివేకము నాకు సవ్యమైన మార్గము చూపించింది.

**19. అద్భుత సంభావనలుః**

మీ వివేకము కూడా జాగృతమై సవ్యమైన నిర్ణయాలు తీసుకొని ఈ యుగసంధి కాలములో సర్వత్రా ఆవరించుకొని ఉన్న మానవజాతి ఊహించని అద్భుతమైన కార్యక్రమాలు చేపట్టి ఆ దైవీశక్తితో



భాగస్వామ్యము ఏర్పరచుకొంటుందని ఆశిస్తున్నాను. బ్రహ్మవర్చస్ ఉద్ఘాటన ఒక సంఘటన కాదు. ఇది ఒక సంభావన. ఇది మహాకాలుని సంభావన. ప్రాచీన ఋషుల ఆధ్యాత్మికశక్తి మళ్ళీ అంకురించడానికి దీనిని ఒక నర్సరీగా, ప్రయోగశాలగా రూపొందించవచ్చు.

**20. బ్రహ్మవర్చస్సుః**

ఆధ్యాత్మికత యొక్క స్వరూపము. సిద్ధాంతాలను, ఆదర్శములను, సంభావనలను అందరికీ తెలియచేస్తుంది.

**21. సామూహిక సమయ, అంశదానములుః**

సమర్ధగురురామదాస్ 700 హనుమంతుని మందిరాల

ద్వారా శివాజీకి సైన్యాన్ని ధనాన్ని ఏర్పరిచాడు. లోకమాన్యతిలక్ గణేశపూజను ఆధారముగా చేసుకొన్నాడు. తులసీదాసు రామచరిత్రను ఆధారముగా తీసుకొని సమాజానికి చక్కని దారి చూపించాడు. అదేవిధముగా నేను నూతనయుగానికి నూతన జ్ఞానమందిరాలు ఏర్పరచదలచుకొన్నాను. మీ ఇళ్ళే ఆ జ్ఞానమందిరాలుగా మారాలి.

**22. ఆధ్యాత్మికతకు ఆధారాలుః**

ప్రతి ఇంటియందు 5 కార్యక్రమాలు తప్పనిసరిగా జరగాలి.

1. పూజ–పంచోపచారపూజ సంకల్పము.



2. జపము - కుటుంబ సభ్యులందరూ కలిసి చేయాలి. విధివిధానాన్ని అర్థము చేసుకొని కలిసి చేయాలి.

3. ధ్యానము అనగా పరిపూర్ణ సమర్పణ.

4. నమస్కారము - ఇంటినుండి బయటకు వెళ్ళేటప్పుడు నమస్కారము పెట్టుకొని వెళ్ళుట. తిరిగి రాగానే నమస్కరించడము.

5. బలివైశ్వదేవము.

**23. జ్ఞానయజ్ఞపు ఎర్రకాగడాః**

వెలిగించండి. ఝోలాపుస్తకాలయము, జ్ఞానరథము ద్వారా నూతనయుగపు ప్రజ్ఞాప్రకాశాన్ని ఇంటింటికీ

తీసికెళ్ళండి. దానికి ఇవ్వగలిగినంత అధిక సమయాన్ని ఇవ్వండి. సుల్తాన్‌పూర్‌లోని లఖపతిరాయ్ అనే లాయరుగారి ఉదాహరణ గుర్తుంచుకోండి.

**24. చేయవలసిన ఏకైక పనిః**

సంపూర్ణ విశ్వాసముతో విచారక్రాంతి అనే అగ్నిని ప్రపంచమంతటా విస్తరింపచేయండి. నన్ను నా గురువు ఎంత వానిని చేశారు!! అలాగే మీరు కూడా నా అంతవారిగా పరిణతి చెందుతారు. 250 సంవత్సరాల క్రిందట అమెరికాలో థామస్ అనే వ్యక్తి నయాగరా జలపాతాన్ని దాటిన ఉదంతము విశ్వాసానికి ఉదాహరణ.

- - - - -

## గాయత్రి మంత్రము :

"ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహీ ధియోయోనః ప్రచోదయాత్"

**భావము** : ప్రాణస్వరూపము, దుఃఖనాశకము, సుఖ స్వరూపము, శ్రేష్ఠము, తేజస్సు గల పాపనాశకమైన, దేవస్వరూపమైన పరమాత్మను మేము అంతరాత్మలో ధరించెదము గాక! ఆ పరమాత్మ మా బుద్ధిని సన్మార్గము వైపు ప్రేరేపించుగాక !

## 24 కోట్ల గాయత్రి మంత్రజపం

సామూహిక మంత్రజపంలో పాల్గొనటానికై మీ జపసంఖ్యను ప్రతీ నెలా మా **యుగశక్తి గాయత్రి కేంద్రము** నకు పోస్టుకార్డు ద్వారా తెలియచేయండి.

**యుగశక్తి గాయత్రి** మాసపత్రిక చదవండి.
సంవత్సర చందా 85/-